# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం 04, జనవరి 2024 పేజీలు: 04




విద్యార్థులు కష్టపడి చదివి


# ఉన్నత స్థాయికి ఎదగాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03:**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మామ అయిన ప్రముఖ వైద్య నిపుణులు ఎన్నారై డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67 జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటుచేసిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లతో కలిసి కలిసి రాజేందర్ రెడ్డి




## అక్రమార్కుల భరతం పట్టడం ఖాయం

-ప్రజా పాలనలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 3:**

పదేళ్ల పాలనలో అవినీతి,అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి భరతం పట్టడం ఖాయమని దోసుకొని దాసుకున్న సొమ్మును తప్పకుండా రికవరీ చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం పై శాఖపురం, రంగాపురం




## ఘనంగా రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పలుచోట్ల మహా అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03:**

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మామ ప్రముఖ వైద్య నిపుణులు ఎన్నారై డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి 67వ జన్మదిన సందర్భంగా తొర్రూర్ మున్సిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ తునం రోజా-ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రవణ్ కుమార్, మండలంలోని సోమవరపుకుంట తండకు చెందిన భానోత్ వెంకన్నల ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,




## షార్ట్ సర్క్యూట్ తో రాతిల్లు దగ్ధం

-మంటల్లో ఖాళీ బుడిదైనా రూ.1ఎనభై వేలు

-ఆస్తి నష్టం 4 లక్షల పైచిలుకు...

-పిల్లల ఉన్నతచదువుకోసమే కిళ్లీ దుకాణం

# ఘనంగా రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలతో కలిసి కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు.నాంచారి మడూరు ప్రభుత్వ పాఠశాలలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ వాటర్ బాటిళ్లలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఈ పీసీసీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు,కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు నర్మాటి గజానంద్, భూసాని రాము,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,



నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, చాపల బాపురెడ్డి, అచ్చిరెడ్డి, జలగం శ్రీనివాస్, బిక్షం గౌడ్, చెవిటి సధాకర్,ఆలువాల సోమయ్య, అశోక్ రెడ్డి, కొమరయ్య, శ్రీనివాస్, సంజీవ, అశోక్,కిషన్ రెడ్డి, రాయపల్లి రాజు, హరికృష్ణ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో రాతిల్లు దగ్ధం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్, డిసెంబర్ 3:**

షార్ట్ సర్క్యూట్ రాతిమిద్దె పూర్తిగా మంటల్లో దగ్ధమైందని బాధితుడు కొండూరు వెంకటరమణ తెలిపాడు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మల్కమామిడి గ్రామంలో బుధవారం ఉదయం 6 గంటల సమీపంలో షార్ట్ సర్క్యూట్ అయి ఇంట్లో ఉన్న విలువైన సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యారని బాధితుడు కొండూరి వెంకటరమణ తెలిపారు. ఇంటి పైకప్పు లో ఒక్కసారిగా మంటలు చెడరేగడంతో గ్రామస్తులు ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. మంటలు తీవ్రస్థాయిలో ఎగిసిపడుతుండడం వల్ల వెంటనే ఫైర్ స్టేషన్



కు ఫోన్ చేయడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది సహకారంతో మంటలను ఆరిపారు. బాధితుడు రోధిస్తూ.. 25 సంవత్సరాల క్రితం వనపర్తి జిల్లా నుండి మొల్కమామిడి గ్రామానికి బ్రతుకుతెరువు కోసం వచ్చి చిన్న పాటి కిరాణం కొట్టును పెట్టడం జరిగిందన్నారు. ఇతనికి బాధితునికి ఇద్దరు ఆడపిల్లలు కావడంతో వారి పై చదువుల కోసం వచ్చిన డబ్బుతో కాస్కో కూస్తో పిల్లల చదువుల కోసమే అయ్యావని తెలిపారు. గత రెండు రోజుల క్రితం మహాలక్ష్మి పొదుపు నుండి లక్ష యాభై వేల రూపాయలు నగదు, మరో రూ.40000 ఇంట్లో పెట్టడం జరిగిందన్నారు. వాటితోపాటు విలువైన వంట సామాగ్రి, దుప్పట్లు, బట్టలు పూర్తిగా మంటల్లో దద్దమైపోయావని బాధితుడు రోధిస్తూ తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు వచ్చి పంచనామ చేసి బాధితునికి నష్టపరిహారం వచ్చే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# విద్యా ప్రదాత వైద్య దాత చెర్లపాలెం ముద్దుబిడ్డ ఎన్.ఆర్.ఐ డాక్టర్ రాజేందర్ రెడ్డి

## డాక్టర్ రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేయూ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ మహమ్మద్ లాల్ పాషా

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03:** మండలం కేంద్రం లోని చర్లపాలెం గ్రామంలో జనహృదయనేత అనుమాండ్ల రాజేందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేయూ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ మహమ్మద్ లాల్ పాషా మర్యాదపరంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హనుమాండ్ల




ఝాన్సీ- రాజేందర్ రెడ్డి ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ, ఎంతోమంది పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసిన మహానుభావులు అని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఉన్న నిరుద్యోగమును చూసి చెలించిపోయి గుర్తురులో తన సొంత భూమిలో వారి అమ్మగారైన పాపమ్మ జ్ఞాపకార్థం కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్మెంట్ భవనమును త్వరలో ఏర్పాటుచేసి పాలకుర్తి లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసమై తన సొంత భూమిలో సొంత ఖర్చులతో భవన నిర్మాణం చేపడుతూ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారని వారు తెలిపారు. వారు భవిష్యత్తులో మరెన్నో మంచి అభివృద్ధి పనులు చేస్తూ పాలకుర్తి ప్రజల ఆశీర్వాదాలు వారిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

పాలకుర్తి శాసనసభ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ శాసనసభ్యుల్లో అతి చిన్న వయసురాలైన ఈమె పాలకుర్తి ప్రజలకి సేవ చేయడంలో ఎప్పటికీ ముందుంటారని ఇక్కడి ప్రజలను గత పాలకులు చేసిన నిర్లక్ష్యపు వాగ్దానాలను కాకుండా బడుగు బలహీన ప్రజలకు తనదైన చర్యలు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

మొదటిపేజీ తరువాయి..)

కట్ చేశారు.అనంతరం మెరిట్ సాధించిన విద్యార్థులకు 50 వేల నగదు ప్రోత్సకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అత్త మామలు ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో చర్లపాలెం పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి రూ.10 వేలు, మంజుల రూ. 2500 రూపాయలు పాఠశాల అభివృద్ధికి ప్రకటించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, ఎంపిటిసి ధర్మారపు కిరణ్, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల భరతం పట్టడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)



గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.గత 10 ఏళ్ల కాలంలో వనపర్తి మంత్రిగా చలామణి అయిన నాయకుడు పెబ్బేరు మండలంలోని దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసుకున్నారని నేటి ఇందిరమ్మ రాజ్యంలో భూ కబ్జాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి నుంచి కచ్చితంగా రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ గ్రామం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి కచ్చితంగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు అందిన వంద రోజుల్లో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని అందుకు సంబంధించి వారికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిక్ కోడ్ ను క్రియేట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ యూనిక్ కోడ్ తో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడి వివరాలు పొందుపరచబడి ఉంటాయని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు.కార్యక్రమంలో శాగాపురం గ్రామ సర్పంచ్ రవికుమార్, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, గ్రామ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ ఎంపీపీ వెంకటరమణ,రంగాపురం గ్రామ సర్పంచ్ గట్టయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, ప్రత్యేక అధికారి మేఘారెడ్డి, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నాయకులు రామచంద్రారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని ముంపు గ్రామ ప్రజల ఏకగ్రీవ తీర్మానం

**-చావనైనసస్తాంగాని ప్రాజెక్టును కట్టనివ్వం**

**-ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఆందోళన ఉధృతం చేస్తాం**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 3





నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని ఉమామహేశ్వర ప్రాజెక్టు ముప్పు గ్రామ ప్రజలందరూ బల్మూరు గ్రామ సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఏ సందర్భంగా ముప్పు గ్రామ ప్రజలందరూ ఈ విధంగా ఉమామహేశ్వర ప్రాజెక్టు గత ప్రభుత్వము తప్పిదాల వల్ల ఈ ప్రాంతం బల్మూరులో ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసినారు ఈ ప్రాంతంలో ఉండే రైతులు అందరూ ముప్పునకు గురి అవుతున్నారు. ఈ యొక్క భూములన్నీ బల్మూరు అనంతవరము అంబగిరి గ్రామాలకు చెందిన దాదాపు 2000 ఎకరాల భూమి ముప్పుకు గురి అవుతుంది. ఇందులో భాగంగా ఎక్కువ ఓ మే బలుమూరు గ్రామానికి చెందినదే అందులో ఉన్నది పూర్తిగా చిన్న కారు రైతులు సన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. వారికి ఒక్కొక్కరికి ఒక ఎకరం రెండు ఎకరాలు 20 గుంటలో అత్యధికంగా 5 ఎకరాల లోబడి మాత్రమే ఉంటుంది వారి భూమి ప్రాజెక్టులో పోతే వారి జీవన విధానం ఆగమై పోతుంది అదేవిధంగా బల్మూరు గ్రామానికి దగ్గరలోనే ఈ ప్రాజెక్టు ఎత్తు 80 మీటర్లతో నిర్మాణము చేస్తున్నారు అని ప్రచారం జరుగుతుంది. 85 మీటర్ల ఎత్తులో ఒక ప్రాజెక్టు నిర్మాణమైతే ఈ గ్రామానికి మొత్తం జలదిగ్బంధంతో చుక్కకుంటుంది దాని ద్వారా ఇండ్లు నిర్వర్యమై పునాదుల్లో నీళ్లు వచ్చి ఇల్లు కూలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున మా గ్రామ ప్రజలు అందరూ పార్టీలకు అతీతంగా ఈ సమావేశం ఏర్పాటు చేసుకొని ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తున్నాము ఆపకుండా ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ముప్పుకు గురి అయ్యే ప్రజలందరూ ఆందోళన ఉధృతం చేస్తాము చావనైనా సస్తాము కానీ ప్రాజెక్టు నిర్మాణము చేయనీయమని ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మా గ్రామంలో ఎన్నికల ప్రచారాలలో భాగంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ గ్రామంలో ఏదైతే ప్రాజెక్టు ప్రాజెక్టు ఉందో దానిని ప్రజలకు ఎక్కువ నష్టం లేకుండా పైపుల ద్వారా నీళ్లు తెచ్చే చెరువులు నిరుపే విధముగా కార్యచరణ రూపొందిస్తాము అని చెప్పారు.దానిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను ముప్పు గ్రామ ప్రజలు కలవడానికి వెళ్లగా వారు మాకు సమయం ఇచ్చి సానుకూలంగా స్పందించారు అదేవిధంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మా ప్రజలను తరపున ఉండే మాకు న్యాయం చేస్తారని భావిస్తున్నామన్నారు అదేవిధంగా ఉమామహేశ్వర ప్రాజెక్టు మాకొద్దు వాననీలే ముద్దు అని రైతులందరూ నినాదాల చేశారు ఈ కార్యక్రమంలో ఖదీర్ మాజీ ఎంపిటిసి, సీతారాం రెడ్డి, వెంకట్ స్వామి, ముప్పుకు గురి అయ్యే రైతులు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# జోగులాంబ జోన్ 7 డీఐజీ గా జోయెల్ డేవిస్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి జనవరి 3



జోగులాంబ జోన్ 7 డీఐజీ గా జోయెల్ డేవిస్ నియమితులయ్యారు.2010 బ్యాచ్ కు చెందిన డేవిస్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ స్పెషల్ బ్రాంచ్ లో డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.బుధవారం జరిగిన బదిలీలలో ఆయన జోగులాంబ జోన్ 7 డీఐజీగా బదిలీపై వస్తున్నారు.ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎల్ఎస్ చౌహన్ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బదిలీ అయ్యారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు బయలుదేరిన గిరిజన క్రీడాకారులు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 3




తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాచలంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఉమ్మడి పాలమూరు ఉమ్మడి నల్లగొండ జిల్లా చెందిన క్రీడాకారులు గత నెల అచ్చంపేట మినీ స్టేడియంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో ఎంపికైన 248 మంది విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆదేశాలనుసారంగా నాగర్ కర్నూలు జిల్లా %ూజమీూ% కన్వీనర్ డుమావత్ తిరుపతయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ స్పోర్ట్స్ ఆఫీసర్ బిలావత్ బిమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఎంపికైన క్రీడాకారుల కోసం మూడు బస్సులను ఏర్పాటు చేసి అదేవిధంగా వారికి కావలసిన వసతులను కూడా ఏర్పాటు చేసి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పాతలావత్ శంకర్ తో జెండా ఊపి వారి ప్రయాణాన్ని మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లేష్ ,లింగయ్య, భాస్కర్, మాసమ్మ,%ఎబొూ% లు నాగరాజు ,బయ్యన్న పవన్, సత్యన్న,రాజేందర్, మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దయ్య, అంజయ్య, వనితరాణి, జానకమ్మ, నరేష్ నాయక్, ఆంజనేయులు, నాగజ్యోతి, రేణుక, రాజు,జ్యోతి,వెంకటేష్ , సుదీర్ , నాలుగో తరగతి ఉద్యోగులు సురేందర్, నాణ్య నాయక్ రామ్లాల్ మునేందర్ ధనమ్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి : 3**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు శ్రీకారం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండ లంలోని క్రిస్టాపురం, అన్నారం గ్రామాల్లో మరియు వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫార్మ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజా పాలన కార్యక్ర మం జనవరి 6వ తేదీ వరకు కొనసాగుతుంది. కావున ప్రజలు అందరూ సంయవనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా కొత్త కరోనా వైరస్ కేసులు కూడా వస్తుండడంతో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు. ఈ దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట ఎక్కడ కానరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందని అన్నారు. అలాగే రేషన్ కార్డు లేని వారు ఎవ్వరు నిరుత్సాహ పడకూడదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గత 10 సవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు అందుకే అప్లికేషన్ తో పాటు ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చని అన్నారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ తీసుకోవాలి అని అధికా రులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికా రులు, సర్పంచ్ లు, ఎం.పీ.టీ.సీ.లు, జెడ్పీ టీసీ, ఇతర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయ కులు, బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు .

# సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించిన బీ.సీ. సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి : 3



మిర్యాలగూడ సినాప్స్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కళాశాల సీనియర్ అధ్యాపకురాలు అనంత లక్ష్మీ గారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, సురేష్ యాదవ్, కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి ,హరి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొవడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న బీ.సీ. సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బీ.సీ. సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, శ్రీరాములు, పవన్, కిరణ్ కుమార్, మరియు లైబ్రేరియన్ సుధాకర్, పావని, హరిత, సుమలత, గాయత్రి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

**- అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామన్నది ఏమైంది...**
**- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న గువ్వల**
**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 3:

కాంగ్రెస్ పార్టీ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్న విధంగా ప్రజలను ఆరు గ్యారెంటీ ల స్కీం పేరుతో మోసం చేసిందని అచ్చంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని గువ్వల బాలరాజు స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ........

ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనీ, డిసెంబర్ 9న మాఫీ చేస్తామన్న రుణమాఫీ ఏమైందనీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ లిగువ్వల బాలరాజు ఆరోపించాడు.

ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని విమర్శించారు. ఏనాడు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల కావస్తున్నా ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రజలను మోసం చేసిందనీ వాస్తవము కాదా అన్నారు. ప్రజలకు ఇస్తామన్న ఉచిత విద్యుత్ కూడా అందించలేక రాష్ట్రంలో అప్పుడే కరెంట్ కోతలు అమలవుతున్నాయనీ తెలిపారు ఆయన ప్రభుత్వం పై మండిపడ్డాడు. ప్రజా దర్బార్ మాట మూడు రోజుల ముచ్చటే అని ఎద్దేవా చేశారు.



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో తమ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

అంతకుముందు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భముగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సావిత్రిబాయి పూలే దేశానికి సేవలు చేసిన విషయంపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతభాయి లోక్యనాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కేటి తిరుపతయ్య ,స్థానిక కౌన్సిలర్లు గడ్డం రమేష్, తగురం శ్రీనివాసులు, సుంకరి నిర్మల బాలరాజు, పదర జెడ్పీటీసీ రాంబాబు నాయక్, బల్మూర్ మండల పి ఎస్ సి ఎస్ ఛైర్మెన్ జబ్బు నర్సయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, గంట్ల సురేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 03:




పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ సంఘసంస్కారిణి సావిత్రిబాయి పూలే సమాజంలోని కులతత్వం , పురుషాధిక్యత ధోరనులు కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత మహిళ ల విద్యా అభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిని, మహిళల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి ,గొప్ప రచయిత్రి ,మంచి వక్త , కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి, యుక్త వయసులోనే సౌఖ్యాలను వదులుకొని,శూద్రులకు దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప గొప్ప మహిళా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ,అధ్యాపకులు రమేష్ ,కుమారస్వామి, ఉప్పలయ్య, సువర్ణ, అన్నపూర్ణ నర్సయ్య, మల్లయ్య, అనిత, రామ్ బ్రహ్మచారి, శివరామకృష్ణ, రాజేష్, అలీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జయంతి వేడుకలు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్మ్రిస్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 3:

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించుకున్నారు. సందర్భంగా పలువురు సావిత్రిబాయి పూలేను స్మరించుకుంటూ.... పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, అన్నగారిన జీవితాల అభ్యున్నతి కోసం నాడు ఎంతో కృషి చేశారని కొనియాడారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే దేశానికి మార్గ నిర్దేశం చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. నాడు చదువు కోసం పట్టుబడి ప్రతి ఒక్కరికి జ్ఞానం సంపాదించే విధంగా ముందుకు వెళ్లిన జ్ఞాన, వీర వనిత అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన్ననూర్ పిటిజి ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు రాధా బాయ్, రాజేశ్వరి, గీతా, లలిత, హుస్సేనమ్మ, ప్రసంగి, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కార్యక్రమం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 3:




హైదరాబాద్ లోని లకిడికాపుల్ అధివృది శాఖ భవన్ లో మాదిగల డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. బుధవారం ఈ కార్యక్రమానికి సభఅధ్యక్షతన మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దండోరా నరసింహ హాజరయ్యాడు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ గా మానవతా మూర్తి, నల్లమల్ల ఉద్యమాల సూర్యుడు, సబ్బా%శీ%డ వర్గల నేత జెట్టి ధర్మరాజుకు ఇవ్వాలని మాదిగ నేతలు డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దండోరా నరసింహ మాట్లాడుతూ..., ధర్మరాజుకు ఎంపీ టికెట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్కతో, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతొ చర్చిస్తామని దండోరా నరసింహ తెలియజేశారు, ఒక దళిత బిడ్డకు ఎంపీ పదవి కాంగ్రెస్ పార్టీ నుండి ఇస్తే దళిత జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ఆలోచించి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జట్టి ధర్మరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వాలని పలువురు డిమాండ్ చేశారు.



# ప్రజా పాలన కార్యక్రమం

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి**

**(నేటి ఫోకస్ న్యూస్): జనవరి 3**

అమ్రాబాద్ మండల పరిధిలోని తుర్కపల్లి ,ఉప్పునుంతల బి కే ,లక్ష్మాపూర్ తాండ, లక్ష్మాపూర్ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం తాసిల్దార్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. దరఖాస్తులు జనవరి ఆరవ తేదీ వరకు ప్రతి గ్రామంలో దరఖాస్తులు తీసుకొనబడును కావున మండల పరిధిలోని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగినది.







# కట్టెల పోయితో వంటలు..

## మబ్బు బారుతున్న కళ్ళు అంటున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి**

**ఆర్ భరత్ జనవరి 3**

నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల లో లక్ష్మి, రజియాన బేగం మధ్యాహ్న భోజన కార్మికులు వారి ఆవేదనను నేటి ఫోకస్ న్యూస్ తో తెలియజేస్తూ ఈ విధంగా ఉన్నది మేము గత 15 సంవత్సరాల నుండి మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యన భోజన కార్మికురాలుగా పనిచేస్తున్నాము అప్పటినుంచి కట్టెల పోయి పైనే ఈ పాఠశాలలో ఉన్నటువంటి 200 మంది విద్యార్థులకు వంట చేసి పెడుతున్నాము కావున మా కళ్ళల్లో పోగా పోయి మా కండ్లు మసకబారి కనపడకుండా అవుతుంది కావున ప్రభుత్వం మా కష్టాన్ని గుర్తించి ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను సబ్సిడీలో మధ్యాహ్న కార్మికులకు ఇవ్వాలని తెలియజేస్తూ మాకు పెంచిన జీతాలు కూడా రావడం లేదు కావున మా కష్టాన్ని గుర్తించి పెంచిన జీతాలు నెలనెలకు వచ్చే విధంగా ప్రభుత్వము మరియు ఉన్నంత అధికారులు కృషి చేయాలని అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నిత్యవసర సరుకుల ధరలు ఎక్కువ ఉన్నాయి కావున మాకు ఇచ్చే బిల్లులు కూడా పెంచి నెల నెలకు ఇచ్చే విధంగా చూడాలని తెలియజేశారు.

# అభివృద్ధి పేరుతో అంతా దోచేశారు

## ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 3:**

గత పదేళ్ల తెలంగాణ పాలనలో అభివృద్ధి ముసుగులో నాయకులు అందిన కాడికి దోచేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గోపాల్పేట మండలం పొలికేపహాడ్, పెద్దమందడి మండలం కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.గత తెలంగాణ పాలనలో అభివృద్ధి అనేది జరగలేదని కేవలం నాయకుల ఆస్తులు పెంచుకోవడానికి అభివృద్ధి మంత్రం జపించారే తప్ప ఎక్కడ అభివృద్ధి పై దృష్టి సారించలేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట మండలం పొల్కే పహాడ్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం తో పాటు, పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లకు సంబంధించి గత నెల 29వ



తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ చేస్తుందని గ్రామస్తులు వారికి కావలసిన ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రతిపక్ష నాయకులు చేసే అనవసరపు మాటలను పట్టించుకోకూడదని లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించిన 100 రోజుల్లో సమస్యకు పరిష్కారానికి కావలసిన ఏర్పాట్లు చేస్తుందని ఆయన భరోసా కల్పించారు. గత పాలనలో గ్రామాలు అన్నివిధాల అభివృద్ధి చెంది ఉంటే గ్రామ గ్రామాన వేలాది దరఖాస్తులు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఆరు గ్యారెంటీ పథకల లబ్ధి చేకూరుతుందని ఎవరు ఎలాంటి అపోహలకు గురికాకూడదని ఆయన అన్నారు.కార్యక్రమంలో పోలికే పహాడ్ సర్పంచ్ రాజు జడ్పిటిసి భార్గవి, సింగల్ విండో డైరెక్టర్ రఘు, మాజీ ఎంపీపీ ప్రభావతమ్మ, మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో లు పాల్గొన్నారు. పెద్దమందడి మండల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్యారెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే అజెండా : బీపీ నాయక్

## విద్యా వాలంటీర్ ను నియమించిన ఎస్ఎంసి చైర్మన్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 03:**

బోనకల్ స్థానిక ఉన్నత పాఠశాల సమస్యలను తెలుసుకొని చేయూతను అందించిన గ్రామ సర్పంచ్ భూక్య సైదా మరియు కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను తెలుసుకుని రానున్న పబ్లిక్ ఎగ్జామినేషన్ దృష్టిలో ఉంచుకొని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గుగులోత్ నాగేశ్వరరావు సూచనల మేరకు విద్యా వాలంటీర్ ఉపాధ్యాయురాలను బీపీ నాయక్ పాఠశాలకు సమకూర్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాల మరుగుదొడ్ల సమస్య గురించి వివరించగా సమస్య పరిష్కారానికి సర్పంచ్ సైదా నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రముఖ అధ్యాపకులు వై. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి

## నిర్వహించిన ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు

**అచ్చంపేట నియోజకవర్గం(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**

**ఆర్ భరత్ జనవరి 3**

అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీల విద్యా హక్కు కోసం కృషిచేసిన తొలితర మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విద్యార్థులు చదువు పట్ల సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని. అదేవిధంగా వారు చేసిన మహిళల విద్య హక్కు ఉద్యమం ద్వారా నేడు మహిళలు ఉన్నంత



స్థాయిలో ఉన్నారు. వారు చేసిన కృషి వల్లనే ఈ సమాజంలో స్త్రీలు విద్య విద్యావ్యవస్థలో ముందడుగు చేస్తున్నారని తెలియజేస్తూ సావిత్రిబాయి




పూలేను పూలమాల ఏసి వారికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులు సంతోష్, కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి లడ్డు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వినోద్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్,సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నీలం శేఖర్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# సొపర్ల నరసమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 03:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కీర్తిశేషులు సోపర్ల నరసమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుమారుడు మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి బుధవారం నాడు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన వేణుగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి ఉదయ్ వెంకన్న పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల రసీదులను భద్రపరుచుకోవాలి

**కురవి (నేటి ఫోకస్ న్యూస్)జనవరి, 03:**

ప్రజా పాలన దరఖాస్తుల రసీదులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ప్రజలకు తెలిపారు. బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కురవి మండలంలోని కంచర్ల గూడెం తండా, కంచర్ల గూడెం గ్రామాలను కలెక్టర్ సందర్శించి అభయహస్తం పథకం కింద స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడుతూ అధికారులకు దరఖాస్తుల అందజేసి స్వీకరించిన రసీదులను పదిలంగా భద్రపరుచుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిశీలిస్తూ దరఖాస్తు లను త్వరితగతిన స్వీకరించేందుకు దరఖాస్తుదారుని పూర్తి పేరు, సెల్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. తద్వారా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సులభతరం అవుతుందని తెలియజేశారు. అనంతరం దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి రసీదును అందజేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో సరస్వతి వ్యవసాయ శాఖ అధికారి ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ బోర్డు డబ్బులను ప్రభుత్వం దోచుకుంది

**ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆరోపణ**

**హైదరాబాద్,జనవరి3**

ఇంటర్ బోర్డుకు సంబంధించిన150 కోట్లు ను ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి. మీడియాతో మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు చరిత్రలో ఇది మొదటి సారి అని, ఇంటర్ బోర్డు డబ్బులను ప్రభుత్వం దోచుకుందన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాల కోసం ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులను 52 కోట్లు కూడా ఇంటర్ బోర్డ్ నుండి చెల్లించాలని ఆదేశించిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఉచిత విద్యకు ఈ పది ఏళ్లలో ఖర్చు చేసింది కేవలం 62 లక్షలు మాత్రమేనని, ప్రభుత్వం ఇంటర్ విద్య ను గాలికి వదిలేసిందన్నారు మధుసూదన్ రెడ్డి. ఇంటర్ బోర్డు ఆర్థిక పరిస్థితి దిగజారిందని, పరీక్షలో డ్యూటీ లో, స్పాట్ వల్యూవేషన్‌లో పాల్గొన్న వారికి రెమ్యునరేషన్ ఇవ్వలేని పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు. 50 వేల మందికి రెమ్యునరేషన్ పెండింగ్ లో ఉందని, 200 మందికి అదనంగా పని చేసినందుకు 80 రోజుల వేతనం ఇవ్వలేదన్నారు. మా డబ్బులు మా ముఖాన పడేయాలని ఇంటర్ బోర్డు నీ డిమాండ్ చేస్తున్నానన్నారు. వివిధ పనుల(ఇంటర్ విద్యా కమిషనరేట్ లో నిర్మాణాలు, జూనియర్ కాలేజి లో మౌలిక వసతుల) కోసం 42 కోట్ల ను నవీన్ మిట్టల్ దారి మళ్లించారని, ఇంటర్ పరీక్షలు నిర్వహించలేని పరిస్థితి అని ఆయన అన్నారు. లావా దేవిలా పై విచారణ జరిపించాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధ్యాపకులకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్ ఇవ్వాలని కోరుతామన్నారు. ఇంటర్ బోర్డు ఆర్థిక స్థితిగతుల పై వైట్ పేపర్ విడుదల చేయాలన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన "దారెల్లి రాకేష్"

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు జనవరి 03:**

ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి విద్యుత్ మల్లు భట్టివిక్రమార్క తో ప్రగతిభవనం మర్యాదపూర్వకంగా కలిసిన బోనకల్ మండల రిపోర్టర్ మన నేటి తెలంగాణ పేపర్ దారెల్లి రాకేష్.ఈ కార్యక్రమంలో దారెల్లి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కిలాడీ లేడీపై 17 కేసులు..

## లిఫ్ట్ అడిగి బ్లాక్ మెయిల్ చేస్తోన్న మహిళా

## కిలాడీ లేడీని అరెస్ట్ చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

**హైదరాబాద్,జనవరి3:**

రోడ్డుపై వెళ్లేవారిని లిఫ్ట్ అడిగి.. వారిని బెదిరించి అందినకాడికి డబ్బులు గుంజుతున్న కిలాడీ లేడీని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నయీమా సుల్తాన్ (32) అనే మహిళ వాహనదారులను లిఫ్ట్ అడిగి బ్లాక్ మెయిల్ చేస్తోంది. అర్జెంటుగా వెళ్లాలని వాహనదారులను లిఫ్ట్ అడిగి.. ఆపై అత్యాచారం పేరుతో బెదిరించి వారి నుంచి డబ్బు గుంజుతోంది. జూబ్లిహిల్స్ నుంచి కేబీఆర్ పార్క్ వరకూ లిఫ్ట్ కావాలని అడుగుతుంది. కారు ఎక్కిన తర్వాత బట్టలు చింపుకుని.. నాపై అత్యాచారం చేశావంటూ సదరు డ్రైవర్ ను బెదిరిస్తుంది. తాను న్యాయవాదిని అని, అడిగినంత డబ్బు ఇవ్వకపోతే పలు సెక్షన్ల కింద కేసులు పెడతానని బెదిరింపులకు పాల్పడుతోంది. మహిళ బెదిరింపులతో.. ఒక డ్రైవర్ జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆమె ఆగడాలు వెలుగుచూశాయి. నయీమా సుల్తాన్ పై ఐపీసీ 389 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆమెపై హైదరాబాద్ లోని పలు స్టేషన్లలో ఇప్పటికే 17 కేసులున్నట్లు గుర్తించారు. నిందితురాలి వద్ద వందలాది కేసులకు సంబంధించిన కేస్ స్టడీస్ వివరాలు లభించాయి. వాటి ఆధారంగానే ఏ కేసులో ఎలాంటి శిక్ష పడుతుందో తెలుసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.